www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



“ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక”లో భాగంగా “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డిజిపి

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి VOLUME : 1 | సంచిక ISSUE : 320 | గురువారం, ఏప్రిల్ 16, 2026 THURSDAY, APRIL 16, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసా చారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు : 8 PAGES : 8 | వెల : 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|



2 లో..

## కులాల గుట్టు విప్పిన ...

# రేవంత్ సర్కారు

**రాష్ట్రంలో మొత్తం బీసీలు 56.33 శాతం ఇందులో ముస్లిం బీసీలు 10.08శాతం**

హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో కులాల వివరాలన్నింటినీ రేవంత్ సర్కారు ఎట్టకేలకు బహిర్గతం చేసింది. గతేడాది ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో.. తెలంగాణ ప్రభుత్వం బుధవారం రాత్రి హడావుడిగా రాష్ట్రంలో ప్రతి కులం, జనాభా ఎంతో స్పష్టంగా తెలిపే సమాచారాన్ని వెల్లడించింది. కులగణనలో సేకరించిన ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ రంగాల్లో ఏ కులం ఏ స్థానంలో ఉందో స్పష్టం చేసే గణాంకాలను ప్రజల ముందు ఉంచింది. స్థూలంగా చూస్తే... రాష్ట్రవ్యాప్తంగా మొత్తం జనాభాలో బీసీలు 56.33 శాతం ఉన్నారు.

- ఎస్సీలు 17.43, ఎస్టీలు 10.45, ఓసీలు 15.79 శాతం
- ఓసీల్లో జనాభా పరంగా రెడ్లదే అగ్రస్థానం
- భూములూ అత్యధికంగా వారి చేతిలోనే
- బీసీల్లో 56 కులాల మధ్య అసమానతలు
- అన్ని కులాల్లో కులాంతర వివాహాల జోరు
- కులం పేరు వెల్లడించని ఓసీలు 12 లక్షలు
- కులగణన వివరాలు ప్రకటించిన ప్రభుత్వం
- వివరాలన్నీ ప్రజలకు అందుబాటులో..
- పార్లమెంటులో జర్చ జరగాలి: పొన్నం




2 లో..

# యుద్ధం వేళ.. ఎగుమతులు డీలా

**యుద్ధం వేళ.. ఎగుమతులు డీలా**

**పశ్చిమాసియాకు ఎగుమతుల్లో 58శాతం క్షీణత**

**మొత్తం ఎగుమతులు 7.44 శాతం డౌన్**

**దిగుమతులదీ అదే పరిస్థితి**

న్యూఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధం భారత ఎగుమతులపై భారీ ప్రభావం చూపుతోంది. మార్చి నెలలో భారత వస్తు ఎగుమతులు 57.95 శాతం క్షీణించాయని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ బుధవారం తెలిపారు. భారత్ సాధారణంగా పశ్చిమాసియాకు ప్రతీ నెలా 600 కోట్ల డాలర్ల (రూ. 55,800 కోట్లు) విలువైన వస్తువులను ఎగుమతి చేస్తుందని, యుద్ధం కారణంగా మార్చిలో ఇవి 350 కోట్ల డాలర్ల (రూ. 32,550 కోట్లు) మేర తగ్గి 250 డాలర్ల (రూ. 23,250 కోట్లు) స్థాయికి పరిమితమైనట్లు ఆయన చెప్పారు. ప్రధానంగా జెమ్స్ అండ్ జువెలరీ, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, పెట్రోలియం ఉత్పత్తులు, బియ్యం ఎగుమతులపై అధిక ప్రభావం పడిందన్నారు. అంతేకాదు, పశ్చిమాసియా నుంచి భారత్‌కు దిగుమతులు సైతం 51.64 శాతం తగ్గాయన్నారు.

**9 నెలల కనిష్ఠానికి వాణిజ్య లోటు**

కేంద్ర వాణిజ్య శాఖ బుధవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. గత నెలలో మొత్తం ఎగుమతులు కూడా వార్షిక ప్రాతిపదికన 7.44 శాతం తగ్గి 3,892 కోట్ల డాలర్లకు (సుమారు రూ. 3.62 లక్షల కోట్లు) పడిపోయాయి. దిగుమతులు కూడా 6.51 శాతం తగ్గుదలతో 5,959 కోట్ల డాలర్లకు (రూ. 5.54 లక్షల కోట్లు) పరిమితం అయ్యాయి. ముడిచమురు, పసిడి దిగుమతులు తగ్గడం ఇందుకు ప్రధాన కారణం. వాణిజ్య లోటు 9 నెలల కనిష్ఠ స్థాయిలో 2,067 కోట్ల డాలర్లుగా (రూ. 1.92 లక్షల కోట్లు) నమోదైంది.

**భారీగా తగ్గిన చమురు, బంగారం దిగుమతులు**

గత నెలలో ముడి చమురు దిగుమతులు 35.91 శాతం తగ్గి 1,218 కోట్ల డాలర్లకు (రూ. 1.13 లక్షల కోట్లు) జారుకోగా.. పసిడి దిగుమతులు కూడా 31.63 శాతం తగ్గుదలతో 306 కోట్ల డాలర్లకు (రూ. 28,458 కోట్లు) పరిమితమైనట్లు కేంద్రం తెలిపింది.

# కుల సమాఖ్యలకు చైర్మన్ల ఖరారు

**17 కులాల అభివృద్ధికి సంబంధించిన కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు నియామకం**

**రెండు రోజుల్లో వెలువడనున్న ఉత్తర్వులు!.. సీఎం రేవంత్ రెడ్డితో మహేశ్ గౌడ్, మీనాక్షి భేటీ**



2 లో..

హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య): బ్రాహ్మణ, కమ్మ, రజక తదితర 17 కులాల అభివృద్ధికి సంబంధించిన కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు చైర్మన్ల నియామకం ఖరారైంది. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్‌ల భేటీలో ఈ నియామకాలు ఖరారయ్యాయి. చైర్మన్లకు సంబంధించి రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల కానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ నిర్మాణం, నామినేటెడ్ పదవులు, ఇతర అంశాలపైనా చర్చించేందుకు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో మీనాక్షీ నటరాజన్, మహేశ్‌గౌడ్ భేటీ అయ్యారు. దాదాపు నాలుగు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. పార్టీ నిర్మాణం, నామినేటెడ్ పదవుల అంశాలపైనా ఈ భేటీలో చర్చించారు. వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా ఉన్న వారి పనితీరునూ సమీక్షించారు. పనితీరు బాగాలేని వారిని, డీసీసీ అధ్యక్షులు.. ఇతర పదవుల్లో ఉన్నవారిని తొలగించి కొత్తవారిని నియమించాలన్నదానిపై సమీక్షించారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపైనా చర్చించారు. ముఖ్యంగా టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రచార కమిటీ చైర్మన్, కోశాధికారి తదితర నియామకాలపైన సమీక్షించారు. రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మహిళ వర్గాల నుంచి కార్యనిర్వాహక అధ్యక్షులను నియమించాలనుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులతో పాటుగా ప్రచార కమిటీ చైర్మన్, కోశాధికారి, ఇతర పదవుల్లో నియామకాలకు సంబంధించి పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. ఆమోదం కోసం అధిష్ఠానానికి పంపాలని నిర్ణయించారు. నియోజకవర్గ పునర్ విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు, అందులో భాగంగా తెలంగాణకు అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో

## భగ్గుమంటున్న భానుడు..

**హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..!**

తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమంటున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. జఓఎ ఔ

రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇవాళ నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట,



2 లో..

## బిహార్ సీఎంగా సామ్రాట్ చౌదరి.. బీజేపీ నుంచి తొలిసారి.. ప్రమాణ స్వీకారం పూర్తి

## మధ్యాహ్న భోజనం తిని.. విద్యార్థిని మృతి, వంద మందికిపైగా ఆసుపత్రిలో చేరిక




2 లో..

## భారత్‌లో చొరబాటుకు సిద్ధంగా 800 మంది ఉగ్రవాదులు..

2 లో..

సంచిక: 320 వార్త వేదిక సూర్య హైదరాబాద్ గురువారం, ఏప్రిల్ 16, 2026

# కులాల గుట్టు విప్పిన రేవంత్ సర్కారు

(మొదటి పేజి తరువాయి)

ఇందులో 10.08 శాతం వెనకబడిన ముస్లింలు ఉన్నారు. ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45, ఓసీలు 15.79 శాతం ఉన్నట్లు తెలిపింది. ఓసీల్లో జనాభా పరంగా రెడ్లదే అగ్రస్థానం. ఓసీల్లో వారు 30.47 శాతం ఉన్నారు. తర్వాతి స్థానంలో ఓసీ ముస్లింలు 11.08 ఉండగా.. వైశ్యులు 9.07 శాతం, కమ్మవారు 6.56 శాతం ఉన్నారు. బ్రాహ్మణులు 5.98 శాతం, వెలమలు 2.56 శాతం ఉన్నారు. కాగా, కులం పేరు వెల్లడించనివారు ఓసీల్లో 21.49 శాతం ఉండటం విశేషం. వీరు మొత్తంగా 12 లక్షల పైచిలుకు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. విద్య, ఉద్యోగాలు, భూములు, ఇళ్లు, కార్లు, ఇలాంటి వాటిలో అగ్రకులాల వారే ముందున్నారు. వీరిలో భూములు అత్యధికంగా రెడ్ల చేతిలో ఉన్నాయి. ఆ తరువాత వరుసగా యాదవ, లంబాడ, ముదిరాజ్, మాదిగ, మున్నూరుకాపులు అత్యధిక భూములు కలిగి ఉన్నారు.

**56 ప్రధాన కులాల మధ్య భారీ అసమానతలు..**

వెనుకబాటుతనం పరంగా రాష్ట్రంలోని 56 ప్రధాన కులాల మధ్య భారీ అసమానతలు ఉన్నాయి. బీసీల్లోని కొన్ని వర్గాలైతే సామాజికంగా, ఆర్థికంగా ఓసీ వర్గాలతో సమాన స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్ర వెనుకబాటుతనం సగటుతో పోల్చితే ఎస్సీ క్రైస్తవులు, కంసాలీలు మెరుగైన స్థాయిలో ఉన్నారు. కాగా, కులాంతర వివాహాలు చేసుకుంటున్నవారు అన్ని కులాల్లోనూ పెరుగుతున్నారు. ఈ వివరాలన్నిటినీ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం విడుదల చేశారు. ప్రజలు ఈ వివరాలను 'డీఈఎస్ తెలంగాణ డాట్ జీవోవీ డాట్ ఇన్' నుంచి పొందవచ్చని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయడం అసాధ్యమని గతంలో మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రకటించిందని, తెలంగాణ ప్రభుత్వం చేసి చూపించిన తర్వాత ఇప్పుడు దేశవ్యాప్త కులగణనకు అయిష్టంగానైనా సిద్ధమైందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున.. తెలంగాణ కులగణనపై పార్లమెంటులో చర్చ జరగాలని ఈ వివరాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని మంత్రి పొన్నం తెలిపారు.

అత్యధిక జనాభా ఉన్న కులాలు

కులం - జనాభా (శాతం)
మాదిగ 36,57,551 (10.3శాతం)
ముదిరాజ్ 26,39,027 (7.4శాతం)
లంబాడీ/బంజారా 24,04,056 (6.8శాతం)
యాదవ 20,18,725 (5.7శాతం)
రెడ్డి 17,10,244 (4.8శాతం)
గౌడ 16,30,187 (4.6శాతం)
మాల 14,71,514 (4.1శాతం)
మున్నూరుకాపు 13,75,018 (3.9శాతం)
పద్మశాలి 11,82,252 (3.3శాతం)

**వర్గాల వారీగా మొత్తం జనాభా**

విభాగం జనాభా శాతం
ఎస్సీ 61,84,319 17.43
ఎస్టీ 37,05,929 10.45
బీసీ (ముస్లిం మినహా) 1,64,09,179 46.25
ముస్లిం మైనార్టీ (బీసీ) 35,76,588 10.08
ముస్లిం మైనార్టీ (ఓసీ) 8,80,424 2.48
ముస్లిం మైనార్టీ (మొత్తం) 44,57,012 12.56
ఓసీ (ముస్లిం మైనార్టీ) 8,80,424 2.48
ఇతర ఓసీలు 47,21,115 13.31
మొత్తం ఓసీలు 56,01,539 15.79

# భారత్‌లో చొరబాటుకు సిద్ధంగా 800 మంది ఉగ్రవాదులు..

## పాకిస్థాన్ భారీ కుట్రను పసిగట్టిన నిఘా వర్గాలు..!

జమ్మూకశ్మీర్ లో మరోసారి అలజడి సృష్టించడం కోసం పాకిస్థాన్ (ఖుఎఅర్ఖుఅ) భారీ కుట్రకు తెరలేపింది. సుమారు 800 మంది ఉగ్రవాదుల (ఎవతీశీతీఅర్ం) ను భారత్‌లోకి పంపేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాయి. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం కలిసి ఈ ప్రణాళికలు రచిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు ఇవాళ (బుధవారం) హెచ్చరించాయి. ఉగ్రవాదులను చొప్పించడం కోసం పాకిస్థాన్.. నియంత్రణ రేఖ వెంబడి, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లను పునరుద్ధరించినట్లు వెల్లడించాయి.

ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉంది. అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇదే అదునుగా భావించి పాకిస్థాన్ ఈ కుట్రకు పాల్పడుతోందని నిఘా విభాగానికి చెందిన ఓ అధికారి తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దాంతో పాకిస్థాన్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున గ్రూపులుగా ఉగ్రవాదులను పంపి భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని పాకిస్థాన్ చూస్తోంది. ఇలాచేస్తే కొందరైనా భారత్‌లోకి చొరబడగలరని పాకిస్థాన్ భావిస్తోంది. గత ఏడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది. దాంతో కశ్మీర్‌లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల నుంచి ఐఎస్ఐపై ఒత్తిడి వస్తోంది. స్థానిక నెట్‌వర్క్‌లు బలహీనపడటంతో, సరిహద్దుల నుంచి శిక్షణ పొందిన, యుద్ధ నైపుణ్యం ఉన్న ఉగ్రవాదులను పంపి భారీ దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ యోచిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

# "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి..

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )

"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఏప్రిల్ 15 వ తేదీ తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి గారు నల్లగొండ జిల్లాలో పర్యటించారు. ఈ కార్యక్రమం లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు వద్ద నేషనల్ హైవే-65 పై "నీ వాహనం వేగంగా వెళ్తుంది.. కానీ నీ జీవితం ఆగిపోతుంది" అనే హెచ్చరిక నినాదంతో ప్రమాదానికి గురైన కారును ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక హోర్డింగ్‌ను తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి డిఐజి ఎల్.ఎస్. చౌహాన్, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రారంభించారు.

అనంతరం పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణ పరిధిలోని నారాయణ హై స్కూల్ ను సందర్శించి పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారాలని సూచించారు. అనంతరం నకిరేకల్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్సీ ఒ ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, డైరీ ఫామ్ చైర్మెన్ గుత్త అమిత్ రెడ్డి, శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మందుల శ్యాముల్, తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, జోగులాంబ గద్వాల్ రేంజ్ డిఐజి ఎల్.హెచ్. చౌహన్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని చెప్పారు. వాహనాలపై వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించాలని అన్నారు. పోలీసు అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారులు ,ఇతర రహదారులపై అతివేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టి సారించాలని, ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పిస్తే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని




అన్నారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకించి రహదారి భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదని, పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరానికి 800 మంది హత్యలకు గురై చనిపోతుండగా ,రోడ్డు ప్రమాదాలలో 7500 మంది చనిపోతున్నారన్నారు. నల్గొండ జిల్లాలో హత్యల కారణంగా 24 మంది చనిపోతే రోడ్ యాక్సిడెంట్లలో 325 మంది చనిపోతున్నారని, సూర్యాపేట జిల్లాలో హత్యల కారణంగా 25 మంది, రోడ్డు ప్రమాదాలలో 230 మంది గత సంవత్సరం చనిపోయినట్లు ఆయన గణాంకాలు వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని, అధికారులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ,ఫోర్ వీలర్ పై వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం వెనక కూర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. రహదారుల పై చనిపోయిన వారిలో 65% కాలినడకన వెళ్లేవారు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారే చనిపోతున్నారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , హెల్మెట్ ధరించాలని ఎవరు వాహనదారునికి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ.. జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉన్నందున రోడ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళన ఉందని , రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్,ఆలైవ్ గొప్ప కార్యక్రమం అని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవంతం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపట్టామని, హెల్మెట్ లేని వారు తప్పకుండా హెల్మెట్ కొనుక్కుని ధరించి వాహనాలు నడపాలని, జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉందని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీసులు తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2024 సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 390 మంది చనిపోతే, గత సంవత్సరం 347 మంది చనిపోయారని తెలిపారు. ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, పరిసరాలను గమనిస్తూ వాహనం నడపడం చాలా ముఖ్యమని, "నాకు డ్రైవింగ్ తెలుసు" అనే నిర్లక్ష్య భావన ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు. రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు , తదితరులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ధరించడం, అతివేగం తగ్గించడం, మద్యం సేవించి వాహనం నడపకుండా ఉండడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయం నుంచి బయటపడ్డ ఒక వ్యక్తి తన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకుంటూ, ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించడం వల్లే ఈరోజు సురక్షితంగా జీవిస్తున్నానని తెలిపారు.

అలాగే ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించిన పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్ నకరెకల్ శాసనసభ్యులు వేముల వీరేశం 2000 మందికి హెల్మెట్లను ఇన్చార్జి మంత్రి, డిజిపిల చేతుల మీదుగా వాటిని అందజేశారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 40 మంది గ్రామ సర్పంచ్లు తమ గ్రామ పరిధిలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపమని తీర్మానిస్తూ తీసుకున్న నిర్ణయాలను రాతపూర్వకంగా మంత్రికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సమావేశ ప్రాంగణంలో కంటి చికిత్స శిబిరాన్ని అరైవ్ అలైవ్ పై ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని సందర్శించారు. అలాగే ప్రమాదానికి గురైన వ్యక్తిని వెంటనే స్పందించి గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వెంకన్న అనే వ్యక్తికి తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం పథకం కింద రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రమేష్,డిఎస్పీ లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, శ్రీనివాస్ రావు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ రజిత, సిఐలు, ఎస్ఐలు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# కుల సమాఖ్యలకు చైర్మన్ల ఖరారు

(మొదటి పేజి తరువాయి)

ఎలాంటి కార్యాచరణ తీసుకోవాలన్నదానిపైనా నేతలు చర్చించుకున్నారు. ఇటీవలి కాలంలో పలువురు మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపైనా సీఎం రేవంత్‌రెడ్డి, మీనాక్షీ నటరాజన్‌లు సమీక్ష చేసినట్లు సమాచారం. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ, పార్టీ ప్రక్షాళనకు మే నెలలో అధిష్ఠానం ముహూర్తం పెట్టిందన్న వార్తల నేపథ్యంలో సీఎం రేవంత్, మీనాక్షి, మహేశ్ గౌడ్ సుదీర్ఘంగా భేటీ అవ్వడం ఆసక్తికరంగా మారింది.

# భగ్గుమంటున్న భానుడు..

(మొదటి పేజి తరువాయి)

జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

# మధ్యాహ్న భోజనం తిని.. విద్యార్థిని మృతి

## వంద మందికిపైగా ఆసుపత్రిలో చేరిక

**భువనేశ్వర్:** ప్రభుత్వ స్కూల్‌లో మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత వంద మందికిపైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఒక విద్యార్థిని చికిత్స పొందుతూ మరణించింది. (ౌబఎవత్ం ఎశీంజూఙ్ఖుశ్రీఅంవఎ) ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని గిరిజన రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆదివారం మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత వంద మందికిపైగా విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడ్డారు.


కాగా, అనారోగ్యం చెందిన విద్యార్థులను తొలుత స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. వారిలో 67 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో బరిపడలోని పీఎంఆర్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించారు. ఐదో తరగతి విద్యార్థిని రూపాలి బెస్రాను సోమవారం ఐసీయూలో చేర్చారు. అయితే చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఆ బాలిక మరణించింది. మిగతా 66 మంది విద్యార్థులు అక్కడ చికిత్స పొందుతున్నారు. మరో 41 మంది కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అడ్మిట్ అయ్యారు.

అయితే ఈ సంఘటనపై ఆగ్రహించిన గ్రామస్తులు రాస్‌గోవింద్‌పూర్-జలేశ్వర్ రహదారిని మంగళవారం దిగ్బంధించారు. మరణించిన విద్యార్థిని కుటుంబానికి పరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మరోవైపు ఈ సంఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయంత్ కుమార్ పాణిగ్రాహిని సస్పెండ్ చేశారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.

# బిహార్ సీఎంగా సామ్రాట్ చౌదరి.. బీజేపీ నుంచి తొలిసారి.. ప్రమాణ స్వీకారం పూర్తి

(మొదటి పేజి తరువాయి)



బిహార్ నూతన సీఎంగా బీజేపీ సీనియర్ నేత సామ్రాట్ చౌదరి ప్రమాణం చేశారు. బుధవారం పాట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ ప్రమాణం చేశారు. గవర్నర్ సయ్యద్ అట హస్నైన్.. సామ్రాట్‌తో ప్రమాణం చేయించారు. ఇప్పటిదాకా సీఎంగా ఉన్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన రాజ్యసభలో సభ్యత్వం పొందారు. ఇప్పుడు ఆయన స్థానంలో సామ్రాట్ చౌదరి సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

బిహార్‌లో ప్రస్తుతం జేడీయూ, బీజేపీ, ఇతర పార్టీలతో కలిసి ఎన్‌డీయే కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. ఇంతకాలం జేడీయూ నుంచి నితీష్ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించగా, ఇంతకాలం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత సామ్రాట్ చౌదరి సీఎం పదవి చేపట్టారు. బీజేపీకి సీఎం పదవి దక్కడంతో జేడీయూకు రెండు డిప్యూటీ సీఎం పదవులు లభించాయి. జేడీయూ ఎమ్మెల్యే విజయ్ కుమార్ చౌదరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్‌లు డిప్యూటీ సీఎంలుగా ఎన్నికయ్యారు. వీరికి క్యాబినెట్ మినిస్టర్లుగా హోదా దక్కుతుంది. బీజేపీ తరఫున బిహార్‌లో సీఎం పదవి చేపట్టడం ఇదే తొలిసారి. ఇంతవరకు రెండు దశాబ్దాల వరకు బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామ్యం కలిగి ఉంది. కానీ, ఒక్కసారి కూడా బీజేపీకి సీఎం పదవి దక్కలేదు. తొలిసారి ఆ పార్టీ నుంచి సామ్రాట్ సీఎం పదవి చేపట్టి అరుదైన ఘనత దక్కించుకున్నారు. సామ్రాట్. సీఎంగా ప్రమాణం చేసిన వెంటనే సామ్రాట్.. సెక్రటేరియట్‌కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం దేశంలో సీఎం పదవిలో కొనసాగుతున్న 16వ బీజేపీ నేతగా సామ్రాట్ నిలిచారు. అంటే.. ప్రస్తుతం 16 రాష్ట్రాల్లో సీఎంలుగా బీజేపీ నేతలు కొనసాగుతున్నారు. దేశంలోని రాష్ట్రాల్లో ఇప్పటివరకు బీజేపీ తరఫున సీఎం పదవి దక్కిన 19వ రాష్ట్రం బిహార్. బీజేపీ చరిత్రలో ఆ పార్టీ నుంచి సీఎం పదవి దక్కించుకున్న 57వ వ్యక్తి సామ్రాట్. గతంలో ఆర్‌జేడీలో ఉన్న ఆయన 2017లో బీజేపీలో చేరారు. బిహార్‌లో వచ్చే నెలలో మంత్రివర్గ విస్తరణ జరగనుంది.

సంచిక: 320 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ గురువారం, ఏప్రిల్ 16, 2026 ||



## మహేంద్ర సీడ్స్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

చౌటుప్పల్ ఏప్రిల్ 15 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామంలో రైతులకు నూతన ఆధునిక వంగడాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు ఈ సందర్భంగా కుంట్ల గూడెం గ్రామానికి చెందిన సప్పిడి సత్తిరెడ్డి గారి వ్యవసాయ పొలంలో పది ఎకరాలలో ఎంపీ 30 33 మరియు కిరణ్ అనే రకాలను సాగు చేసి మంచి ఫలితాలను సాధించారు పంటలో ఒక్కొక్క కంకిలో సుమారు 350 నుండి 400 గింజలు ఉన్నాయని ఎకరాకు 30 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులకు విశ్వాసం వ్యక్తం చేశారు అది గుర్తించిన కంపెనీ ప్రతినిధులు సీనియర్ ఫ్యాక్టరీ మేనేజర్ బుర్ర అనిల్ గారి ఆధ్వర్యంలో రైతులకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రైతులు రఘునాథరెడ్డి నర్సిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు వంద మంది రైతులు పాల్గొన్నారు ఈ సదస్సులో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం డీలర్ కర్పూరి సైదులు మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు

## హజ్రత్ సయ్యద్ షా అబ్బాస్ ఖాద్రీ ఉర్సు ఉత్సవాల కు ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్ ఏప్రిల్ 15 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం హజ్రత్ సయ్యద్ షా అబ్బాస్ ఖాద్రీ దర్గా ఉత్సవాలు షేక్ సలీమ్ ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని ఆయన మాట్లాడారు. శాంతి సామరస్యానికి ప్రతీకగా ప్రజలకోసం వారు చేసిన ,మంచిపనులు, వారి కృషి నీ కొనియాడుతూ ఏటా పూలమాల తో పూజించి ఉర్సు ఉత్సవాలు చేయడం, కుల మతాలకు అతీతంగా అన్న దానం చేయడం అభినందనీయమని ఇంద్రసేనారెడ్డి అన్నారు,

ఈ కార్యక్రమంలో నిర్వహకులు సయ్యద్ సలీం, సయ్యద్ పలువురు మైనార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు....

## ఉమ్మడి సోషల్ మీడియా ఇలా రీఛార్జిగా వల్కి దిలీప్

చౌటుప్పల్ ఏప్రిల్ 15 వార్తా వేదిక సూర్య



యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేసే దిశగా చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన వల్కి దిలీప్‌ను ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నియమించడం పట్ల కాంగ్రెస్ నాయకులు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ ఈ బాధ్యతలు నాపై ఉంచిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

అలాగే యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇన్‌చార్జీలు శ్రీమతి దుబ్బాక చంద్రిక, పాలడుగు నాగార్జున గారు, అలాగే మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. రాబోయే రోజుల్లో ప్రతి యువకుడు ముందుకు వచ్చి పార్టీ బలోపేతానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను ఆయన తెలిపారు.

## అభివృద్ధి విషయంలో వెనకడుగువేయం మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, ఎప్రిల్ 15(వార్త వేదిక సూర్య)



బిజెపి ప్రభుత్వం అభివృద్ధి విషయంలో కట్టుబడి ఉంటుందని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. బుధవారం వెస్ట్ మరేడ్పల్లి సంతోష్ దాబా నందు రూ: 28 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను ఆమె కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బిజెపి తోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

# ఊదరి నర్సింహ్మాకు తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు

### - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో అవార్డు అందజేత

చౌటుప్పల్ ఏప్రిల్ 15 వార్తా వేదిక సూర్య



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత వర్గానికి చేసిన సేవలు గుర్తించి ప్రభుత్వం దళితరత్న అవార్డులను అందిస్తోంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్లసింగారం గ్రామానికి చెందిన ఊదరి నర్సింహ్మ తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డుకు ఎంపికయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కో - చైర్మన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లిబిల్లి మహేందర్ లు ఊదరి నర్సింహ్మాకు తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఊదరి నర్సింహ్మా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. కొన్ని సంవత్సరాలుగా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేశానని గుర్తు చేశారు. అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని గుర్తు చేశారు. ప్రభుత్వం తనను గుర్తించి అవార్డు అందజేయడం జీవితంలో మర్చిపోలేని ఘట్టమన్నారు. తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. భవిష్యతులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. అవార్డు ఎంపికలో సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత కోచింగ్ను స్వదినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి



### సిఐ మన్మధ కుమార్

చౌటుప్పల్ ఏప్రిల్ 15 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని షాపింగ్ మాల్ కాంప్లెక్సో రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంసెట్ నీట్ ఐఐటి ఉచిత కోచింగ్ ఇస్తున్న సందర్భంగా బుధవారం చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా సిఐ మన్మధకుమార్ మాట్లాడుతూ ఉచిత కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని చరవాణి ముఖ్యం కాదు చదువు ముఖ్యమని ఎంసెట్ లో మంచి ర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు ఉచిత శిక్షణ ఇస్తున్న అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు మల్లేష్ , ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు డి.శేఖర్ ను అభినందించారు ఇంటర్మీడియట్ ఇంటర్మీడియట్ ఫలితాలు వెలుబడిన సందర్భంగా స్టేట్ ర్యాంకులు సాధించిన ఎంపీసీ విద్యార్థిని కే.శ్రీనిధ (994), కే. వైష్ణవి (992), బైపిసి విద్యార్థిని ఎన్, సునీత (985), జి .వైశాలి (983), మార్కులు సాధించిన విద్యార్థినులకు పూల బొకే ఇచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు పేద విద్యార్థిని అయినా కే, వైష్ణవి కి పై చదువుల కోసం అయ్యే ఖర్చు రత్నం ఫౌండేషన్ బరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు, మల్లేష్ సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్, అధ్యాపకులు జి .మల్లయ్య , సన , సురేఖ , గణేష్ , శ్రావణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల న్యాయపోరాటం: 8వ రోజుకు చేరిన సమ్మె

### ఆర్టిసన్, కాంట్రాక్ట్ కార్మికులకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య ) :



తమ సేవల క్రమబద్ధీకరణ, సమాన వేతనాలు మరియు అలవెన్సుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19,000 మంది ఆర్టిసన్ ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

ఈ నేపథ్యంలో, మణికొండ బీఆర్ఎస్ నాయకులు బుధవారం నార్సింగిలోని టీజీఎస్పీడీసీఎల్ డీఈ (ఆపరేషన్స్) కార్యాలయాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కార్మికులు ఎదుర్కొం టున్న పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా కొంతమంది కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు విమర్శించారు. కార్మికులపై దౌర్జన్యంగా 'ఎస్మా' (ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్) ప్రయోగించడాన్ని బీఆర్ఎస్ నాయకత్వం తీవ్రంగా ఖండించింది. దీనివల్ల కార్మికులు తమకు అందాల్సిన ప్రమాద బీమా ప్రయోజనాలను కోల్పోతున్నారని, తద్వారా వారు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. న్యాయం, సంక్షేమం నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ,

# శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్, ఆరాంఘర్ జంక్షన్లలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య ) :

ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల ప్రాణాపాయాలను నివారించవచ్చని అధికారులు పేర్కొన్నారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" ప్రచార కార్యక్రమం బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆరాంఘర్ జంక్షన్ వద్ద భారీ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాబిన్ 10 గారు శివరాంపల్లి పాఠశాల మరియు రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు చిన్న వయసులో వాహనాలు నడపడం (మైనర్ డ్రైవింగ్) చట్టరీత్యా నేరమని, అది అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, అతివేగాన్ని నియంత్రించాలని సూచించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ నియమాలను పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అనంతరం విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బంది కలిసి ఆరాంఘర్ జంక్షన్ వద్ద భారీ మానవహారం నిర్వహించారు. రోడ్డు భద్రతా నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. ఇదే తరుణంలో ఆరాంఘర్ వద్ద హెల్మెట్ లేని వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ డి సి పి -3 శ్రీ రామదాస్ తేజవత్, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఒ సి హెచ్. రాజు, ఆర్ ఐ గణేష్, రాజేంద్రనగర్ ఎస్ హెచ్ ఒ ముత్తు యాదవ్, అత్తాపూర్ ఎస్ హెచ్ ఒ నాగేశ్వరరావు, కొండాపూర్ ఎఎంవి ఐ మనోజ్, ఆర్‌డబి ఎ ఈ ఈ విజయ్, శివరాంపల్లి పాఠశాల హెడ్ మాస్టర్ బి. శ్రీను నాయక్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## మైలర్ దేవ్‌పల్లిలో మార్మోగుతున్న హిందూ సమ్మేళన నినాదం

### - ఉత్సాహంగా కొనసాగుతున్న ప్రచార కార్యక్రమాలు
### - ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
### - 19న జరిగే సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపు

మైలర్ దేవ్ పల్లి,ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య )

ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న భారీ హిందూ సమ్మేళనాన్ని పురస్కరించుకుని మైలర్ దేవ్‌పల్లి డివిజన్ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. సమ్మేళన ప్రాముఖ్యతను వివరిస్తూ కార్యకర్తలు, నిర్వాహకులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. బుధవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. హిందూ ధర్మ రక్షణ, ఐక్యత లక్ష్యంగా జరుగుతున్న ఈ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి కుటుంబం నుండి సభ్యులు తప్పనిసరిగా హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో అదరహో అనిపించారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు సమ్మేళన ప్రచారానికి ప్రత్యేక శోభను తీసుకు వచ్చాయి. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు, స్థానికులు చిన్నారుల ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సమాజానికి నిజమైన సేవకులు పారిశుద్ధ్య కార్మికులే: తోకల శ్రీనివాస్ రెడ్డి

### అంబేద్కర్ జయంతి సందర్భంగా కాటేదాన్‌లో కార్మికులకు ఘన సన్మానం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య )



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం కాటేదాన్ డివిజన్ పరిధిలోని పల్లె చెరువు అంబేద్కర్ విగ్రహం వద్ద పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు, డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి కార్మికులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి నిజమైన సేవకులు పారిశుద్ధ్య కార్మికులేనని కొనియాడారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మిక సోదర, సోదరీమణులకు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతగా ఉండాలని కోరారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా సమాజంలో కష్టపడే వర్గాలకు గౌరవం కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు డివిజన్ స్థాయి నాయకులు, బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు తప్పదు

### శంషాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష, ఒకరికి సామాజిక సేవ

### 32 కేసుల్లో రూ. 57,500 జరిమానా విధింపు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య ) :
రోడ్డు నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. శంషాబాద్ (ఆర్జిఐఎ) ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చేపట్టిన తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 32 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని రాజేంద్రనగర్ 10వ స్పెషల్ కోర్టు గౌరవ న్యాయమూర్తి కె. వేణుగోపాల్ రెడ్డి ముందు హాజరుపరచగా, వారికి జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తూ న్యాయమూర్తి.తీర్పు నిచ్చారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడిన రాకేష్ కుమార్ మరియు సునీల్ కుమార్ అనే వ్యక్తులకు ఒక రోజు సాధారణ జైలు శిక్ష మరియు చెరో రూ. 2,500 జరిమానా విధించారు. అదేవిధంగా నర్సిములు అనే వ్యక్తికి ఒక రోజు సామాజిక సేవతో పాటు రూ. 2,500 జరిమానా విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మొత్తం 32 కేసుల్లో రూ. 57,500 జరిమానా వసూలైంది. డ్రంక్ అండ్ డ్రైవ్: 12 కేసుల్లో రూ. 28,500 జరిమానా, సెల్ ఫోన్ డ్రైవింగ్: 10 మందికి రూ. 11,500 జరిమానా. లైసెన్స్ లేని ప్రయాణం: 06 కేసుల్లో రూ. 9,000 జరిమానా, మైనర్ డ్రైవింగ్ మైనర్లకు వాహనాలు ఇచ్చినందుకు యజమానికి రూ. 1,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా శంషాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రత దృష్ట్యా నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## నకిరేకల్ లో "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట"



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )
నకిరేకల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత--శ్రీనివాస్, మండల విద్యాధికారి మేకల నాగయ్య, స్థానిక కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం కూడా అందిస్తున్నామని తెలిపారు.

## చిన్నపిల్లల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకం

### జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )
చిన్నపిల్లల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకమని జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి తెలిపారు. '8 వ పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని చర్లపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే ఈ కార్యక్రమంలో తల్లి-శిశు పోషణ, ఆరోగ్య అవగాహనపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారూ.మాట, కదలికలు, స్పందన ప్రతి పిల్లలో వయస్సు ప్రకారం గమనిస్తూ వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ఆరు నెలలలో చిన్నారులు చిరునవ్వు, తిరగడం, సంవత్సరంలోపు పిల్లలు నడవడానికి ప్రయత్నం చేయడం, రెండు సంవత్సరాలలో వాళ్ళు చిన్న చిన్న మాటలు మాట్లాడటం ఎప్పటికప్పుడు వెంటనే గుర్తించాలన్నారు. ఈ లక్షణాలు లేకపోతే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. తల్లిదండ్రులకు పిల్లలతో ఎక్కువగా మాట్లాడడం, ఆటలు ఆడించడాం, ప్రేమగా చూసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టీవీ, మొబైల్ ఎక్కువగా చూపించకుండా ఆటలు ఆడేలా అక్షరాలు గుర్తుపట్టేలా వారికి నేర్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సిడిపిఓ తూముల నిర్మల, సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ వద్ద 'ఏం ఎన్ ఎస్ ' నల్ల సముద్రం

### భారీ 'బ్లాక్ సెల్యూట్' ర్యాలీతో దద్దరిల్లిన హైదరాబాద్!

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్


### డాక్టర్ బైరి నరేష్ ఆధ్వర్యంలో నాలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన బ్లాక్ సోల్జర్స్

### కార్యక్రమంలో ప్రత్యామ్నాయ పద్ధతిలో అక్షరాభ్యాసం, ప్రత్యామ్నాయ సంస్కృతిలో దండల పెళ్లిళ్లు





హైదరాబాద్/ వార్త వేదిక సూర్య :-
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం (ఏం ఎన్ ఎస్ ) ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన 'బ్లాక్ సెల్యూట్' కార్యక్రమం అప్రతిహతంగా సాగింది. సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్ నేతృత్వంలో జరిగిన ఈ భారీ ప్రదర్శనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుండి వేలాది మంది కార్యకర్తలు, మహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో వైజ్ఞానిక స్పృహ పెరగాలని, అంబేద్కర్ ఆశించిన మూఢత్వ రహిత సమాజ నిర్మాణం కోసం ఏం ఎన్ ఎస్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.మతమౌఢ్యానికి వ్యతిరేకంగా 'పుస్తక యోగ', 'అక్షరధ్యానం' వంటి వినూత్న ప్రయోగాలు నిర్వహించారు. బాబా సాహెబ్ విగ్రహం సాక్షిగా వేలాది మందితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించి, అంధవిశ్వాసాలను వీడతామని ప్రతిజ్ఞ చేయించారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సాగిన ఈ ర్యాలీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించగా ర్యాలీలో డప్పు డ్యాన్సులు, సాంస్కృతిక ప్రదర్శనలు, రమేష్ డప్పు బృందం నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీ అనంతరం చిన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ పాల్గొన్నారు. పాఠ్య పుస్తకాల్లో అంబేద్కర్ జీవిత చరిత్ర చేర్చాలనీ, మూఢనమ్మకాల నిర్మూలనకు రాష్ట్రంలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఇంకా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బైరి నరేష్ అందించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు




తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, అకునూరి మురళి, సీ. అంజనేయ రెడ్డి వంటి ప్రముఖులు పాల్గొని హేతువాద దృక్పథంపై దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇల్లు ఒక విజ్ఞాన కేంద్రం కావాలని, బాబాల మోసాలను అరికట్టడానికి యువత నడుం బిగించాలని డాక్టర్ బైరి నరేష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, ప్రత్యామ్నాయ సంస్కృతిలో దండల పెళ్లిలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏం ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చక్కర్ల నీలకంఠం , ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, యూత్ కమిటీ జాతీయ అధ్యక్షుడు బైరి అచ్యుత్ రాజ్, ప్రధాన కార్యదర్శి గోమాస సందీప్ ,కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ, రాష్ట్ర యూత్ కమిటీ, దాదాపుగా ఆరు రాష్ట్రాల నుండి జిల్లా కమిటీ సభ్యులతో పాటు నాయకులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు .

## జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్యశాల సంయుక్త గా " చలివేంద్రం " ఏర్పాటు





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )
12 వ బె టాలియన్ అన్నెపర్తి ప్రాంగణం లో వేసవి కాలం సందర్భంగా పాదాచారుల దప్పిక తీర్చటానికి జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్య శాల వారిచే చలివేంద్రం ఏర్పాటు చేశారు. గత పదకొండు సంవత్సరాలనుండి ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతీ ఒకరు వినియోగించు కోవాలని బె టాలియన్ కమాండెంట్ వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా జగిని వెంకన్న మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరము లాగే ఈ సమ్మర్ కూడా చలి వేద్రం ఏర్పాటు చేయటం మాకు చాలా సంతృప్తి, ఆనందదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ జగిని ఆదిత్య, జగిని వెంకన్న, కమండెంట్ వీరయ్య, అడిషనల్ నాగేశ్వర్రావు డి . ఎస్ పి లు, సి ఐ లు, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సిసి రోడ్ పనులను పర్యేక్షించిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, ఎప్రిల్ 15(వార్త వేదిక సూర్య)
మోండా మార్కెట్ డివిజన్ ఆదయ నగర్ లో జరుగుతున్న సిసి రోడ్ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి పర్యేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజీపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, గణేష్, నర్సింగ్, భాగ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం ..

### పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

### "రోడ్డు భద్రత అందరి బాధ్యత -- నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చు"

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )






నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమం మూడవ రోజు గా పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను వివరించారు. చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలలో నల్లగొండ జిల్లాలో ప్రతి సంవత్సరం ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని అన్నారు.

అలాగే విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం

స్కూల్‌కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకొని జాగ్రత్తగా దాటడం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం కారులో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ వినియోగించడం

స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశం ఇచ్చే విధంగా మునుగోడు క్రాస్ రోడ్డులో హ్యూమన్ చైన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలనే లక్ష్యాన్ని వెల్లడించారు.రోడ్డు భద్రత నియమాలను పైన మరియు తల్లితండ్రులకు హెల్మెట్ పైన అవగాహన కల్పిస్తూ లేఖలు రాసిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్. ఐ లు గోపాల్ రావు, సతీష్,ఇతర పోలీస్ అధికారులు, స్కూల్ ప్రిన్సిపాల్ బాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాల్గొన్నారు.



# తెలంగాణ శాస నమండలి చైర్మ న్ గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్ చాట్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య)

: రాష్ట్ర రా జకీయాలు, రైతు సమస్యలు, మా రుతున్న సమీకరణాలు అన్న కో ణంలో నల్లగొండ జిల్లాలో భవిష్య త్ రాజకీయాలు, అభివృద్ధి దిశలపై తెలంగాణ శాస నమండలి చైర్మ న్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం నల్లగొం డలో మీడియాతో చిట్ చాట్ ప్రస్తుతానికి హాట్ టాపిక్‌గా మారింది ఆయన వ్యాఖ్యలు రా బోయే రోజుల్లో రాష్ట్రానికి ఏ మార్గం చూపుతాయోనన్న ఆసక్తి నెలకొంది. కేవలం జనాభా ఆధారంగా మాత్రమే డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో కేంద్రం సీట్లను 50 శాతం పెంచే ఆలోచన లో ఉందని చెప్పారు. మరోవైపు, జనాభా ం జీఎస్టీ కలిపి లెక్కించా లని రాష్ట్రాలు సూచిస్తు న్నాయని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో కలపకూడ దని పలు రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయని, జమిలీ ఎన్ని కలు జరిగితే దేశం రెండు విడతలుగా ఎన్నికలకు వెళ్లే అవ కాశముందని సూచించారు. తె లంగాణలో సుమారు 20 ల క్షల మంది వలస కూలీలు పనిచేస్తు న్నారని, ఇది రాష్ట్ర ఆ ర్థిక వ్యవస్థ లో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పా రు. రాజకీయాల్లో డబ్బు ప్రవాహం త గ్గించకపోతే, భవిష్యత్‌లో సామాన్యుడు పోటీ చేయడం కష్టమవు తుందని గుత్తా హె చ్చరించారు. అ ధికార పార్టీలో అసంతృప్తి సహజ మని, బి ఆర్ఎస్ మళ్లీ టిఆర్ఎస్‌గా మారుతుందనే ప్రచారం జరుగు తుందని తెలిపారు. పేరు మార్పుపై ఆత్మపరిశీలన అవసర మని సూచించారు. రైతులకు



ఊరటగా ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు లేవని చెప్పా రు. సన్నధాన్యం సేకరణ సాఫీగా సాగుతోందని, మి ల్లులను మూసివేయించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. కేం ద్రం 20 శాతం బాయిల్డ్ రైస్, 80 శాతం రారైస్ కోరుతుం టే, మి ల్లర్లు మాత్రం బాయిల్డ్ రైస్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారని, వే సవిలో రారైస్ సేకరణలో నష్టాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఏఎమ్మార్పీ కింద 4000 క్యూసెక్కు ల నీరు రావా ల్సి ఉండ గా ప్రస్తుతం 2400 క్యూసెక్కులు మాత్రమే వ స్తు న్నాయి. సాగునీటి కాలువలను విస్తరించడం ద్వారా రైతు లకు మరింత లాభం చేకూరుతుందని సూచించారు.

# విద్యుత్ ఉద్యోగుల ఆర్టిజిఎన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



### సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ ,,చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, డిమాండ్..

దేవరకొండ ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లి లోని డివిజన్ ఆఫీస్ కార్యాలయంలో విద్యుత్తు ఆర్టిజన్ కార్మికుల సమస్యల సాధనకై 8 వ రోజు దీక్ష చేస్తుండగా వారికి మద్దతుగా సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ సంఘీభావం తెలిపారు, అనుబంధ సంఘమైన బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం కూడా సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం తక్షణమే విద్యుత్ ఆర్టిజిఎన్ కార్మికులు చేపట్టేటటువంటి సమ్మె డిమాండ్లను తక్షణమే తీర్చాలని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని తర్వాత ఒకే సంస్థ ఒకే సర్వీసు రూల్స్ అమలు చేస్తామని చెప్పి కార్మికులకు మోసం చేసిందని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఒకే సంస్థ ఒకే సర్వీసు రూల్స్ ఉండాలని తక్షణమే ఆర్ ఆర్ టి జి యన్ సమస్యలు పరిష్కరించాలని. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి సమస్యలు సాధించేవరకు ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీ ఎస్ ఈ బి. రూల్స్ ను అమలు చేయాలని విద్యుత్ కార్మికుల దీక్షలో ఈరోజు 8వ రోజు లో భాగంగా జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ సంఘీభావం తెలుపుతూ దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నాయకులు రెడ్డి కోటేశ్వరరావు, గిరి వెంకటయ్య గౌడ్, వసంత్ కుమార్, నాతి యాదయ్య గౌడ్, మెరుగు శ్రీను, విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు కాంచన పెళ్లి సైదులు. పాతన బోయిన నరేష్. ఓర్సు శంకర్. చిట్టి మల్ల వెంకన్న. పి సైదాచారి. వినోద్. సురికి ఆంజనేయులు. మొదలగు వారు పాల్గొన్నారు

# నల్గొండ జిల్లాలో మొట్టమొదటి మహిళా సమాఖ్య సంఘ భవనం కొత్తపల్లి గ్రామంలో ప్రారంభం



### 'మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకం."

### నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య):-

నేరేడుగొమ్ము మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని మహిళా సంఘాలు మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు సొంత భవనాలు అవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు దిశగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి పనికి తన వంతు కృషి చేస్తానని, మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.

కొత్తపల్లి, గుర్రపు తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి,ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. ఇల్లు ప్రతి కుటుంబానికి పెద్ద ఆస్తి అని, ఇలాంటి పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు

గుర్రపు తండా గ్రామ పంచాయతీ పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన వడ్లకు సరైన ధర లభించేందుకు ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. మధ్యవర్తుల ద్వారా రైతులు నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకోవడం వల్ల వారికి అధిక లాభం చేకూరుతుందని చెప్పారు కొత్తపల్లి మరియు పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉ పయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు.

కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.

కొత్త పల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గుద్దటి నాగయ్య కుటుంబానికి



పరామర్శించారు.

నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన పై మండల స్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం, గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేయడం మా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. నేరేడుగొమ్ము మండలంలో రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవితాలను మరింత సుఖవంతం చేస్తాం. రైతు బీమా మాదిరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి బీమా సదుపాయాన్ని కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇట్టి పథకాన్ని జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/- రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు 500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల మంజూరు, కళ్యాణలక్ష్మి/షాది ముబారక్ చెక్కులు అందించడం జరుగుతుంది అని అన్నారు. ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలు అమలులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు,రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ గ్రామ సర్పంచులు,ఉ పసర్పంచులు పాల్గొన్నారు



## కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలి : నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 15 ( వార్తా వేదిక సూర్య ):-



దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ ,అదనపుర్ కలెక్టర్ శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

రైతులు పండించిన వడ్లను గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు


రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు.

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే అన్నారు.

అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పి ఏ పల్లి మండలశీలో నూతన వధూ వరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్



దేవరకొండ ఏప్రిల్ 15 ( వార్తా వేదిక సూర్య ):-

పి ఏ పల్లి మండలం అజ్మాపురం కి చెందిన గుండాల శ్రీనివాస్ - నాగమ్మ గారి కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అజ్మాపురం మాజీ సర్పంచ్ రామ కృష్ణ . పవన్. ఇద్దయ్య యాదయ్య సత్యనారి చకిలం శ్రీనివాస్ యాదవ్ కృషతదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య):-



గుడిపల్లి మండలం గణపురం గ్రామంలో జరిగిన వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు శు భాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డ, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కటికనేని మాధవ రావు, తోటకూరి పరమేష్,సర్పంచులు రయినబోయిన శ్రీను, నగేష్,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, నర్సింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## పసునూరు రఘు మా రెడ్డి జ్ఞాపకార్థంగా బస్టాండ్ వద్ద చలివేంద్ర కేంద్రం నీ ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ న్యాయని జమున మాధవరెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి పట్టణం బస్టాండ్ సమీపంలో సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తండ్రి పసునూరి రఘుమారెడ్డి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో ఉపసర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ డాకు నాయక్, వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

## శివ ఏజెన్సీస్ నిర్వాహకులను సన్మానించిన కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు



దేవరకొండ ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య ):-

కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన శివ ఏజెన్సీస్ నిర్వాహకులు బుధవారం 100 కేజీల పెరుగును అందజేశారు. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు శివ ఏజెన్సీస్ శివ స్వామి శివను బుధవారం ఘనంగా సన్మానించారు. ఒకరోజు దాతగా ముందుకు వచ్చి 2000 మందికి మజ్జిగ పంపిణీ చేసిన శివకు కెఎంపీ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భగవంతుడు వారికి, వారి కుటుంబ సభ్యులకు మంచి జరిగేలా చూడాలని కోరారు. వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేస్తున్న కేఎంపి హెల్పింగ్ హాండ్స్ కు దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, అందుగుల పరమేష్, బొడ్డుపల్లి మల్లికార్జున్, ఆడెపు శోభన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి - అశోక్ చంద్ర

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )



3 వ డివిజన్ పరిధిలోని లెప్రసీ కాలనీ కి చెందిన కడారి బుచ్చయ్య అనారోగ్యానికి గురై మరణించగా, వారి మృత దేహానికి 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి -అశోక్ చంద్ర నివాళులర్పించి, మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ స్థానిక నాయకులు నాని ,రాజేందర్, నరేష్,స్వామి , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా పెద్ద ఎత్తున ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది



## ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )

రోడ్డు ప్రమాదాలు జరగకుండా పెద్ద ఎత్తున ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 13 నుండి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పోలీస్, రవాణాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని చెప్పారు. వాహనాలపై వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించాలని అన్నారు. పోలీసు అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారులు ,ఇతర రహదారులపై అతివేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టి సారించాలని, ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పిస్తే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని, అలాగే నకిరేకల్ లో స్థలం చూపిస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకించి రహదారి భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదని, పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరానికి 800 మంది హత్యలకు గురై చనిపోతుండగా ,రోడ్డు ప్రమాదాలలో 7500 మంది చనిపోతున్నారన్నారు.నల్గొండ జిల్లాలో హత్యల కారణంగా 24 మంది చనిపోతే రోడ్ యాక్సిడెంట్లలో 325 మంది చనిపోతున్నారని, సూర్యాపేట జిల్లాలో హత్యల కారణంగా 25 మంది, రోడ్డు ప్రమాదాలలో 230 మంది గత సంవత్సరం చనిపోయినట్లు ఆయన గణాంకాలు వివరించారు.అన్ని శాఖల సమన్వయంతో వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని, అధికారులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ,ఫోర్ వీలర్ పై వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం వెనక కూర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. రహదారుల పై చనిపోయిన వారిలో 65% కాలినడకన వెళ్లేవారు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారే చనిపోతున్నారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , హెల్మెట్ ధరించాలని ఎవరు వాహనదారునికి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ.. జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉన్నందున రోడ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళన ఉందని , రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్,ఆ లైవ్ గొప్ప కార్యక్రమం అని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవంతం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపట్టామని, హెల్మెట్ లేని వారు తప్పకుండా హెల్మెట్ కొనుక్కుని ధరించి వాహనాలు నడపాలని, జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తామని తెలిపారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉందని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీసులు తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2024 సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 390 మంది చనిపోతే, గత సంవత్సరం 347 మంది చనిపోయారని తెలిపారు. రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు , తదితరులు మాట్లాడారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఐజి చౌహాన్, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ రజిత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం 2000 మందికి హెల్మెట్లను ఇవ్వాలని నిర్ణయించగా ఇన్చార్జి మంత్రి, డిజిపి ల చేతుల మీదుగా వాటిని అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 40 మంది గ్రామ సర్పంచ్లు తమ గ్రామ పరిధిలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపమని తీర్మానిస్తూ తీసుకున్న నిర్ణయాలను రాతపూర్వకంగా మంత్రికి అందజేశారు.

అరేయ్ అలైయు కార్యక్రమంలో భాగంగా సమావేశ ప్రాంగణంలో కంటి చికిత్స శిబిరాన్ని అరైవ్ అలైవు పై ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని మంత్రి సందర్శించారు.


# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని, లారీలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా మిల్లుల సామర్థ్యం సరిపోకపోతే అదనపు మిల్లులను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారి సర్టిఫికెట్ ఇచ్చే వరకు లోడింగ్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. వరి పంట పరిస్థితులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెగుళ్ల గురించి ప్రశ్నించగా, ఒక రైతు పంటపై పురుగుమందులు పిచికారీ చేసినప్పటికీ చివరి దశలో దోమ కాటు కారణంగా నష్టం వాటిల్లిందని వివరించారు. మరో రైతు నాలుగు ఎకరాలు కౌలు తీసుకుని, రెండు ఎకరాలు స్వంతంగా కలిపి మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశానని తెలిపారు. అనంతరం మండలంలోని జివ్విగూడెం గ్రామంలో ఉన్న శివ సాయి వినాయక రైస్ మిల్లును కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం ,గన్నీ బ్యాగుల నిల్వ గదులు, బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నామని మిల్ యజమాని రవీందర్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం వేగవంతంగా అన్ లోడ్ చేసుకోవాలని , ప్రతి దశలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల డీటీ దీపక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ , మిల్లుయజమాని రవీందర్ రెడ్డి, అనిత రవీందర్ రెడ్డి , రైతులు ఉన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు తెలంగాణ మోడల్ స్కూళ్లు

## జిల్లా కలెక్టర్.బి చంద్రశేఖర్.

### దేవరకొండలో తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే బాలు నాయక్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )

బుధవారం జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ప్రీ-ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు విద్యను అందించే విధంగా ఆధునిక సదుపాయాలతో తెలంగాణ మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఉన్నత పాఠశాల లే-అవుట్ ప్రకారం తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటుకు స్థలం అనుకూలంగా ఉందని కలెక్టర్ అన్నారు.ఈ మోడల్ స్కూల్ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు ఒకే చోట ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందుబాటులో ఉంటుందని చెప్పారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డైనింగ్ హాల్, కిచెన్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు,. మూత్రశాలలు (టాయిలెట్లు), బాత్రూములు, విశాలమైన ఆట స్థలం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థుల రవాణా కోసం బస్సుల సదుపాయం కల్పించబడుతుందని,నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవచ్చని చెప్పారు.

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో పార్వతి, పాఠశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి , అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# దేవరకొండ మండలం లోని బాలుర గురుకుల పాఠశాల /కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి .చంద్ర శేఖర్





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )

పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యత పై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

బుధవారం దేవరకొండ మండలంలోని కొల్లి ముంతల పహాడ్ గ్రామంలో ఉన్న బీసీ బాలుర గురుకుల పాఠశాల /కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ప్రతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు సక్రమంగా పనిచేస్తూ విద్యార్థులకు తగిన వెలుతురు అందేలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. అలాగే డోర్లు, కిటికీలు బాగుండేలా చూసుకోవాలని ,మూత్రశాలలు (టాయిలెట్లు) పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

డైనింగ్ హాల్ను పరిశీలించిన ఆయన, భోజనశాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు.స్టోర్ రూమ్ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ, నాణ్యతపై ప్రశ్నలు అడిగి, సరైన విధంగా నిర్వహణ ఉండాలని తెలిపారు. వంటగదిలో తయారవుతున్న భోజనాన్ని పరిశీలించి, ముఖ్యంగా చికెన్ ఎప్పుడు తెచ్చారు, ఎలా వండుతున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల హాజరు పట్టికను కూడా పరిశీలించి, వారి ఆరోగ్యం, వసతి పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,బీసీ వెల్ఫేర్ ఆర్ సి ఓ స్వప్న ,దేవరకొండ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సాగర్, ఎంపీడీవో పార్వతి, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు

# "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి..

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )

"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఏప్రిల్ 15 వ తేదీ తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి గారు నల్లగొండ జిల్లాలో పర్యటించారు. ఈ కార్యక్రమం లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు వద్ద నేషనల్ హైవే-65 పై "నీ వాహనం వేగంగా వెళ్తుంది.. కానీ నీ జీవితం ఆగిపోతుంది" అనే హెచ్చరిక నినాదంతో ప్రమాదానికి గురైన కారును ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక హోర్డింగ్ను తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి డిఐజి ఎల్.ఎస్. చౌహాన్, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రారంభించారు.

అనంతరం పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణ పరిధిలోని నారాయణ హై స్కూల్ ను సందర్శించి పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారాలని సూచించారు. అనంతరం నకిరేకల్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్సీ a ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, డైరీ ఫామ్ చైర్మెన్ గుత్త అమిత్ రెడ్డి, శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మందుల శ్యాముల్, తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, జోగులాంబ గద్వాల్ రేంజ్ డిఐజి ఎల్.హెచ్. చౌహాన్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రివర్యులు అడ్లురి లక్ష్మణ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు. పోలీసు అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారులు ,ఇతర రహదారులపై అతివేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టి సారించాలని, ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పిస్తే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని, అధికారులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ,ఫోర్ వీలర్ పై వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం వెనక కూర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. రహదారుల పై చనిపోయిన వారిలో 65% కాలినడకన వెళ్లేవారు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారే చనిపోతున్నారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , హెల్మెట్ ధరించాలని ఎవరు వాహనదారునికి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ.. జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉన్నందున రోడ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళన ఉందని , రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్,ఆ లైవ్ గొప్ప కార్యక్రమం అని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవంతం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపట్టామని, హెల్మెట్ లేని వారు తప్పకుండా హెల్మెట్ కొనుక్కుని ధరించి వాహనాలు నడపాలని, జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉందని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీసులు తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2024 సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 390 మంది చనిపోతే, గత సంవత్సరం 347 మంది చనిపోయారని తెలిపారు.ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, పరిసరాలను గమనిస్తూ వాహనం నడపడం చాలా ముఖ్యమని, "నాకు డ్రైవింగ్ తెలుసు" అనే నిర్లక్ష్య భావన ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు.రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు , తదితరులు మాట్లాడుతూ అలాగే రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయం నుంచి బయటపడ్డ ఒక వ్యక్తి తన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకుంటూ, ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించడం వల్లే ఈరోజు సురక్షితంగా జీవిస్తున్నానని తెలిపారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించిన పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ విప్ నకరెకల్ శాసనసభ్యులు వేముల వీరేశం 2000 మందికి హెల్మెట్లను ఇన్చార్జి మంత్రి, డిజిపిల చేతుల మీదుగా వాటిని అందజేశారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 40 మంది గ్రామ సర్పంచ్లు తమ గ్రామ పరిధిలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపమని తీర్మానిస్తూ తీసుకున్న నిర్ణయాలను రాతపూర్వకంగా మంత్రికి అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సమావేశ ప్రాంగణంలో కంటి చికిత్స శిబిరాన్ని అరైవ్ అలైవ్ పై ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని సందర్శించారు.అలాగే ప్రమాదానికి గురైన వ్యక్తిని వెంటనే స్పందించి గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వెంకన్న అనే వ్యక్తికి తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం పథకం కింద రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రమేష్,డిఎస్పీ లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, శ్రీనివాస్ రావు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ రజిత, సిఐలు, ఎస్ఐలు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నల్గొండ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో మీడియా కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో సూపరింటెండెంట్ డాక్టర్ జి. నర్సింహా రావు నేత, డి . ఎం.ఈ ఆదేశాల మేరకు మీడియా కాన్ఫరెన్స్ హాల్ ను ప్రారంభించారు. ఇంచార్జ్ మీడియా స్పోక్ పర్సన్ గా డాక్టర్ శ్రీకాంత్ వర్మ డిప్యూటీ సూపరింటెండెంట్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ కార్యక్రమం లో మీడియా మిత్రులు,హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకై అరై వ్ అలైవ్



**రామన్నపేట ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరై వ్ అలైవ్ ఛాంపియన్ కాం పెయిన్ 2026 కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి ఆకాంక్ష్ యాదవ్, ఆదేశానుసారం రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లోని విద్యార్థులు లతో సుభాష్ విగ్రహం, రామన్నపేట లో మానవహారం బుధవారం నిర్వహించారు. హెల్మెట్ , సీటు బెల్టు , త్రిబుల్ డ్రైవింగ్, మద్యం త్రాగి వాహనాలు నడపకూడదని వారి తల్లి తండ్రి కి తెలియజేయాలని అవగాహన కల్పించారు. ఇంకా స్కూల్ పిల్లలతో "నాన్న ప్లీజ్ హెల్మెట్ కొనండి మీకు అమ్మకు అనే అంశంపై" వ్యాస రచన నిర్వహించారు ఇట్టి కార్యక్రమం లోసిఐ రామన్నపేట సర్కిల్, ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్సై రామన్నపేట డి. నాగరాజు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలడుగులో ఉచిత వైద్య శిబిరం




**మోత్కూరు, ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య );** రైతు కుటుంబాల సభ్యులు ఆరోగ్య బీమా పథకం తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని మన గ్రోమోర్ సెంటర్ ఏరియా మేనేజర్ పండు సురేష్, మార్కెటింగ్ మేనేజర్ జానయ్య కోరారు. బుధవారం మండలంలోని పాలడుగు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 60 మంది బిపి షుగర్ 20 మంది పల్స్ రేట్ పై ప్రాథమిక పరీక్షలు నిర్వహించి 20 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మేనేజర్ హరిబాబు , డాక్టర్ శివాని, గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్, ఉప సర్పంచ్ ధడిపల్లి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంపల్లి లలిత, రైతులు ముక్కాముల వీరయ్య , పూలమ్మ ,సుగుణమ్మ, లక్ష్మమ్మ, బిక్షం గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ :ఏప్రిల్ 15 (వార్తావేదిక సూర్య ) :** వలిగొండ మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన దేశిరెడ్డి నరసింహారెడ్డి కి చికిత్స నిమిత్తం సర్జరీకి అవసరమైన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన రూ.2,50,000/- రూపాయలను చెక్కును భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆయన కుమారునికి దేశ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ ,వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ , మచ్చగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి ,వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, రెడ్ల రేపాక సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్, అక్కంపల్లి గ్రామ సర్పంచ్ దేశి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, అక్కంపల్లి ఉప సర్పంచ్ నిమ్మల కృష్ణ ముదిరాజ్, రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, బుంగపట్ల రామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దబావి (చాకంపల్లి) లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మోటకొండూరు, ఎప్రిల్ 1(వార్త వేధిక సూర్య):** మండలంలోని పెద్దబావి (చాకంపల్లి) గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆలేరు వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దబావి చాకంపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మోటకొండూర్ మండల ఎమ్మార్వో రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పిఎసిఎస్ తాజా మాజీ అధ్యక్షులు మొగులగాని మల్లేష్ ,ఉప సర్పంచ్ చేపూరి అంజిరెడ్డి,వార్డు మెంబర్లు వాకిటి మల్లారెడ్డి,జల్తారు రాజు, బండ రజిని,వేల్పుల నాగరాణి, సాపిడి నవ్య, అర్ ఐ లు ఆసిఫ్, రామారావు ఏపీఎం ఆనంద్,జిపిఓ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాపిడి ఉపేందర్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క నాగిరెడ్డి ,పెద్దబావి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాధవ రెడ్డి , రైతులు మరియు పిఎసిఎస్ ఆలేరు కార్యదర్శి ఇందూరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోరా..!

**మోత్కూరు, ఏప్రిల్ 15(వార్తా వేదిక సూర్య );** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద గత ఏడాది కురిసిన వర్షాలకు మినీ ట్యాంక్ బండ్ పై ఉన్న ఈ రోడ్డు వార్ వన్ సైడ్ అయ్యి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దీంతో ఆ సమయంలో టూ వీలర్ చిన్న చిన్న వాహనాలు తప్పా ఆర్టీసీ బస్సులు అధికలోడుతో వెళ్లే వాహనాలను మండలంలోని పాటిమాట్ల క్రాస్ రోడ్ నుంచి అనాజిపురం, బుజిలాపురం గ్రామాల మీదుగా మోత్కూరు కు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**మినీ ట్యాంక్ బండ్ కృంగి పోవడంతో..**

ఈ రోడ్డు మిని ట్యాంక్ బండ్ రోడ్డు కుంగిపోవడం వల్ల ప్రజలు ప్రాణభయంతో వణికిపోయారు. అధికారులు మాత్రం లిప్‌స్టిక్ లాంటి తాత్కాలిక మరమ్మతులతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు అప్పట్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు దెబ్బతిన్న పనులను అప్పటి ఇరిగేషన్ శాఖ చేపట్టిన మరమ్మతులు కేవలం ఒక్కరోజు కూడా నిలవలేక పోయింది. అధికారులు చేస్తున్న పనులపై మళ్లీ పగుళ్లు రావడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఇది మరమ్మతు పేరు చెప్పి మట్టిని కొంచెం పూడ్చినట్టే తప్పా, నాణ్యత లేని పనులు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగటామదుతున్నారు. ఒకవేళ చెరువుకట్ట కూలిపోతే దానికి బాధ్యత వహించే వారు ఎవరు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజల్లో భయం అధికారుల నిర్లక్ష్యం.**

చెరువుకట్ట పక్కనే వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు ప్రతిరోజూ ఈ రహదారిపైనే ఆధారపడి ఉంటారు. ఇలాంటి పరిస్థితులల్లో మరమ్మతులు కూడా ఫలించకపోవడం ప్రజల్లో మరింత భయాన్ని కలిగిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వలన ఏ క్షణంలోనైనా పెద్ద ప్రమాదం సంభవించవచ్చునని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నాడు పోలీసులు ఇరిగేషన్ సిబ్బంది కాపలాదారుల్లా.....**

ప్రమాదకర పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నా,తాత్కాలిక చర్యలతో సరిపెట్టుకొని అధికారులు ప్రజల ప్రాణాలను రిస్క్‌లో పెట్టారు.. చెరువుకట్టపై వాహన రాకపోకలను పోలీసులు నిలిపివేసి, ఇతర మార్గాలపై మళ్లించారు.ఒక కానిస్టేబుల్, ఇరిగేషన్ సిబ్బందిని అక్కడే ఉంచి పరిస్థితిని పర్యవేక్షించడం మాత్రమే జరుగుతోంది. ఇది సమస్యకు పరిష్కారమా? లేక కేవలం ప్రమాదాన్ని వాయిదా వేసినట్టా? అని ప్రజలు మాత్రం ప్రశ్నించవల్సిన పరిస్థితి ఏర్పడింది..



**రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి**

**గుండు వెంకట నర్సు సిపిఎం మండల కార్యదర్శి**



మినీ ట్యాంక్ రోడ్డు ప్రమాదకరంగా ఉంది. గత ఏడాది వర్షాలు వచ్చినప్పుడు ఈ రోడ్డు వన్ సైడ్ కృంగిపోయింది..ఆ సమయంలో మినీ ట్యాంక్ బండ్ రోడ్డు చెరువు దగ్గరలో ఉన్నందున ఆ సమస్యను సంబంధిత అధికారులు శాశ్వతంగా పరిష్కరించలేకపోయారు. ప్రస్తుతం చెరువులో నీరు తగ్గినందున ఈ వేసవిలోనైనా ఈ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి.



**శాశ్వత పరిష్కార మార్గం చూపరా...... .**

తాత్కాలిక పనులు పనికి రావని అంగీకరించినట్టే. ప్రతిసారి వర్షాలు కురిసినప్పుడు కుంగి పోవడం తాత్కాలిక మరమ్మతులు చేయడంతో సరి పెడుతున్నారు.మట్టి వేసి, జేసీబీలు తిప్పి, అధికారులు ఫొటోలు దిగుతారు. కానీ శాశ్వత పరిష్కారం మాత్రం ఎవరూ చూపరు. ప్రజల ప్రాణాలకు విలువ లేదా స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ వేసవిలోనైన పరిష్కారం లభించేనా...... . నాడు వర్షాలు వస్తున్నాయని ఇరిగేషన్ ఆర్ అండ్ బి. అధికారులు సందర్శించి......ఫుల్ ట్యాంక్ నీరు ఉందని ఇప్పుడు ఈ పని చేయలేమని చేతులు ఎత్తివేసిన అధికారులు ఈ వేసవిలోనైనా ఈ మిని ట్యాంక్ బండ్ రోడ్డును శాశ్వత మార్గం లభించేనా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈసారి ఈ సమస్య పరిష్కారం లభిస్తుందో లేదో అనేది వేచి చూడాల్సిందే.

**ప్రతిపాదనలు పంపాం ....**

**- ఇరిగేషన్ శాఖ ఏఈ అఖిల్ .**

మినీ ట్యాంక్ బండ్ పై కృంగిపోయిన రోడ్డు మరమ్మతులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాం. ప్రభుత్వం నుంచి నిదురిల కాగానే వెంటనే పనులు ప్రారంభిస్తాం.

## చంద్రబాబు హాయంలో తెలంగాణలో చేసిన అభివృద్ధి

**(యాదాద్రి భువనగిరి బ్యూరో ),ఏప్రిల్ 15 వార్తా వేదిక సూర్య :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ సందర్భంగా ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో తెలంగాణ లో చేసిన అభివృద్ధి పనులపై ఆ పార్టీ నాయకులు ప్రజలకు వివరించే కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా పార్టీ మాజీ కేంద్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు కాశీనాథ్, మాజీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు బడుగు దానయ్య, భువనగిరి పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కుందారపు కృష్ణాచారి ల ఆధ్వర్యంలో బుధవారం నాడు 1995లో భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో రామానంద తీర్థ పేరున గ్రా సంస్థను ఆనాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు చేతుల మీదుగా చంద్రబాబునాయుడు ప్రారంభించిన విద్యాసంస్థను సందర్శించారు. 1996లో మహాత్మా గాంధీ ప్రియ శిష్యులు ఆచార్య వినోబా భావే జన్మదిన సందర్భంగా భూదానోద్యమానికి భూమి దానం చేసిన వెదిరి రామచంద్రారెడ్డి గారిల కాంస్య విగ్రహాలను ప్రతిష్టించి పోచంపల్లి ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేశారు. 1997లో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎక్కువ



కాలం ముఖ్యమంత్రిగా కొనసాగి తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి చరిత్ర సృష్టించిన ప్రజా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. బాబు ఆయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కుందారపు ప్రవీణ్, కర్నాటి వినయ్ తదితరులు పాల్గొన్నారు

## గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి

**- గోనేటి కిషన్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి ఏప్రిల్ 15 ,వార్తా వేదిక సూర్య :** గో మాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలని భువనగిరి జనగాం హనుమకొండ వరంగల్ మహబూబాబాద్ జిల్లాల గో ఆరాధన ఉద్యమ ప్రధాన సంరక్షక్ గోనెటి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో గోశాలను ఆయన సందర్శించారు. ఆంజనేయ స్వామికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కిషన్ రెడ్డి కి దేవాలయ కమిటీ అధ్యక్షుడు బల్ల దుర్వాసులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంరక్షణకు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేంద్రియ వ్యవసాయంలో గుహదారిత ఉత్పత్తులు వినియోగించుకోవాలని, గో పరిరక్షణకు బోర్డును ఏర్పాటు చేయాలని, వేద లక్షణాలు కలిగి ఉన్న గో ఆధారిత పంచగవ్య ఉత్పాదనల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. గోహత్యను రూపుమాపేందుకు ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని , గోవును దేశమాతగా గౌరవించాలని, అన్నారు. గో ఆరాధన దినోత్సవం సందర్భంగా ఈనెల 27న జిల్లా కలెక్టర్,




తాసిల్దార్ కు వినతిపత్రం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి జిల్లా ఉపాధ్యక్షుడు, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షుడు బల్ల దుర్వాసులు, ఉపాధ్యక్షులు సకినాల నాగయ్య, ప్రతినిధులు విడం చక్రపాణి , బడుగు మహేష్, వనం ఉభయాకర్, పూజారి తడక ఆంజనేయులు, కటకం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెర్యాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**- వేసవిలో పాడి పశువుల రక్షణే ధ్యేయం**



**మోటకొండూరు, ఎప్రిల్ 15 ( వార్త వేధిక సూర్య):** పశువుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే గాలికుంటు వ్యాధి నిర్మూలనలో భాగంగా, బుధవారం మండల పరిధిలోని తెర్యాల గ్రామంలో పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. గ్రామీణ పశువైద్యులు ఈ మహేందర్ మరియు ఎల్.ఎస్.ఏ అనిత నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల వల్ల పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సకాలంలో టీకాలు వేయించడం ద్వారా పశువుల మరణాలను అరికట్టవచ్చని, పాల దిగుబడి తగ్గకుండా జాగ్రత్త పడవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్ గ్రామ ఉప సర్పంచ్ బాజ మోహన్ వార్డు సభ్యులు రేగు రజిత-శ్రీహరి రైతులు మంత్రి సతీష్ (జేసీబీ), బొంగు నరేష్, బొంగు భాస్కర్, బండ పరుశరాములు, బండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం వారితో సమావేశమైన సర్పంచ్

**మహేశ్వరం ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య) :** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం మరియు అనుబంధ సంఘాల వారితో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునుగపాటి నవీన్, సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మహేశ్వరం గ్రామ దుకాణదారుల తో మహేశ్వరం మెయిన్ చౌరస్తాలో ఏర్పాటుతున్న ట్రాఫిక్ ఇబ్బంది ఫుట్ పాత్ దుకాణములు గురించి చర్చించడం జరిగింది తేదీ 18 ఏప్రిల్ 2026 శనివారం రోజున ఉదయం 9 గంటలకు మహేశ్వరం పోలీసు శాఖ వారు నిర్వహిస్తున్నటువంటి అవగాహన సదస్సులో ప్రతి ఒక్క దుకాణదారుడు పాల్గొని పోలీసు అధికారులు సూచనలు సలహాలు తెలుసుకొని తమ తమ వ్యాపారాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప సర్పంచ్ జోరల రమేష్. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు కాకి పరమేష్ ముదిరాజ్. ఆకుల వీరీ బాబు. మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం. ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సలీం. మోలగశి మహేష్. కోశాధికారి గాజుల శ్రీనివాస్. ఉప కోశాధికారి కడేమోని బాలయ్య. ప్రచార కార్యదర్శులు షేక్ హాజీ బాబా. పులిగిల్ల బాలా చారి. కార్యదర్శులు టీశీగరికారి రామోజీ. కాకి రాజేష్ ముదిరాజ్. మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ పాండురంగయ్య. ప్రధాన కార్యదర్శి మోదిని శివప్రసాద్. బైక్ మెకానిక్ అండ్ ఆటోమొబైల్స్ యూనియన్ అధ్యక్షులు మంకాల రామచంద్రయ్య ముదిరాజ్. హెయిర్ సెలూన్ యూనియన్ అధ్యక్షులు దూసకంటి మైసమ్మ రాజ్. దూసకంటి సత్తయ్య. ఐరన్ అండ్ డ్రై



క్లీనింగ్ షాప్స్ యూనియన్ అధ్యక్షులు చింతకింది సురేష్. సభ్యులు గోల్కొండ సత్తయ్య. వెల్డింగ్ షాప్స్ యూనియన్ అధ్యక్షులు పులిగిల్ల వెంకటేష్ చారి. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాఘవేందర్. ఎలక్ట్రికల్స్ అండ్ హార్డ్వేర్ యూనియన్ సభ్యులు షేక్ ఖాజా. భీమనపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం ప్రచార కార్యదర్శి షేక్ హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు,

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 320
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి గురువారం, ఏప్రిల్ 16, 2026

# గురుకులాలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

### అభినందించిన సర్పంచ్ జన్నే సిద్దులు



**మోటకొండూరు/ఏప్రిల్ 15 వార్త వేదిక సూర్య:** ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన మోటకొండూరు మండలంలోని మాటూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బైరపాక సాత్విక్, దర్బార్ హార్దిక్ లను గ్రామ సర్పంచ్ జన్నె సిద్దులు మరియు ఏ ఏ పి సి ఛైర్మన్ సూదగాని బబిత సత్యనారాయణ అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.ప్రధానోపాధ్యాయులు పట్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ జన్నె సిద్దులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుంది అనడానికి నిదర్శనమే ఈ విద్యార్థులు సాధించిన గురుకుల సీట్లు అని అన్నారు.

## రామచంద్రయ్య కుటుంబాని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్



**మహేశ్వరం ఏప్రిల్ 15 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామంలో బైళ్ళ రామచంద్రయ్య, అకార మరణం చెందారు , వారి కుటుంబాని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ తరపున ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్, 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, అలాగే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు, పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటాదని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఆవ కొమురయ్య, కొత్త మాస్ మురళి,చిట్టి గణేష్, తడకల శీను, వడ్డే శీను,తడకల నర్సింగ్, సిరిగిరిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టే మల్లేష్, తదితరులు పాల్గొన్నారు,

## దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**మోత్కూరు, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య ):** పెండింగ్ లో దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని మోత్కూరు, అడ్డగూడూరు మండలాల దళిత బంధు లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఈ మేరకు మోత్కూరు విశ్రాంతి భవనానికి వచ్చిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు దళిత అభివృద్ధి సంక్షేమానికై అప్పటి బారాస ప్రభుత్వం 10 లక్షల రూపాయల దళిత బంధు పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 3 లక్షల రూపాయలు బ్యాంక్ లో జమ చేశారని ,బ్యాంక్ లో జమ చేసిన కొద్ది రోజులలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఈ నిధులు ఆగిపోయాయని చెప్పారు. బ్యాంక్ లో నిలిచిపోయిన దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే సామేల్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు కూరెళ్ల విష్ణు, శ్రీరాముల నర్సయ్య,చెడిపల్లి రఘుపతి, కడియం నాగయ్య, ఇటికాల ఆంజనేయులు, చిప్పలపల్లి నర్సయ్య, పోలెపాక అబ్బులు, వడ్డే యాదగిరి, తొంట అబ్బులు, నవీన్ పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కో ఆప్షన్ నోటిఫికేషన్ విడుదల

**మోత్కూరు, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య ):** ఈనెల 16న మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులకు ఎన్నుకోవడానికి. దరఖాస్తులు ప్రారంభం కానుందని, అర్హత కల్గిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రూల్స్ 2020 ప్రకారం 21ఏళ్లు నిండి మున్సిపల్ లో ఓటరు నమోదు అయ్యి గతంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా, మున్సిపల్ కౌన్సిలర్ గా ఉండాలని ఇందులో ఒకరికి మహిళకు అవకాశం ఉందని చెప్పారు. రాజకీయ పరిజ్ఞానం అనుభవం ఉన్న మైనార్టీ వర్గానికి చెందిన ఇద్దరినీ ఎంపిక చేయనున్నట్లు వారిలో ఒక మహిళ ను ఎంపిక చేయాలని నిబంధనలు ఉన్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తులు 23 సాయంత్రం 5:00 లోపు చేసుకోవాలని, ఆ తదుపరి వచ్చిన దరఖాస్తులను పరిగణంలోకి తీసుకోమని స్పష్టం చేశారు.

## జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా జాహంగీర్ నియామాకం



**మోత్కూరు, ఏప్రిల్ 15 ( వార్త వేదిక సూర్య):** జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా మోత్కూరు సాక్షి రిపోర్టర్ వెలిమినేటి జాహంగీర్ మూడోసారి నియమితులయ్యారు. గత మూడు దశాబ్దాలపైగా జర్నలిస్టుగా రాణిస్తున్న జాహంగీర్ ప్రస్తుతం టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులుగా , కొనసాగుతున్నారు..జర్నలిస్టులు ఎదు ర్కొంటున్న అనేక సమస్యలపై తమ వంతుగా నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన చేస్తున్న అంకితభావం నిబద్ధతనే ప్రస్తుతం జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఇటీవల రాష్ట్ర సమాచార కమీషనర్ ఉ త్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జాహంగీర్ బుధవారం "వార్త వేదిక సూర్య"ప్రతినిదితో మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, న్యాయబద్ధంగా రావాల్సిన అక్రిడేషన్లు, అర్హులైన జర్నలిస్టందరికీ ఇళ్లస్థలాల అంశంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా జాహంగీర్ నియామకం పట్ల మోత్కూరు జర్నలిస్టులు బుర్ర శ్రీను, గాదెబోయిన నాగరాజు, వారాల నరేష్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.




## ట్రాఫిక్ నియమాలపై తల్లిదండ్రులకు విద్యార్థులు లేఖలు అడ్డగూడూరు పోలీసులు వినూత్న అవగాహన



**మోత్కూరు (అడ్డగూడూరు), ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** ట్రాఫిక్ నియమాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు అడ్డగూడూరు పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేఖలు రాయించారు. ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అడ్డగూడూరు పోలీసులు గోవిందపూరం గ్రామంలో విన్సెంట్ పల్లోట్టి పాఠశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేసి స్థానికులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా కంచనపల్లి గ్రామంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినుల చేత వారి తల్లిదండ్రులకు లేఖలు రాయించడం ద్వారా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. మేము చెప్పేది మీరు పాటించండి అనే సందేశంతో విద్యార్థులు రాసిన ఈ లేఖలు కార్యక్రమానికి ప్రత్యేకతను చాటుకున్నాయి. ఈ వినూత్న ప్రయత్నం ద్వారా చిన్నారులే తమ కుటుంబాలల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో పోలీసులు ముందడుగు వేసినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## మహేశ్వరం గ్రామ 3వ వార్డు లో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన పలువురు నాయకులు



**మహేశ్వరం ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం 3వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో హెచ్ఎండిఏ నిధుల 5 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్.కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామపంచాయతీ సభ్యులు.ఆవులకాడి కిష్టమ్మ. షేక్ ఆజం. ఆకుల వీరుబాబు. కడ మోని ప్రభాకర్ . సున్నం కృష్ణ.శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు స్వర్ణ గంటి ఆకాష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్లగారి చందు. కాకి మల్లేష్ ముదిరాజ్. కటికల జగన్ ముదిరాజ్. సేమియా నాయక్. 3వ వార్డు వాస్తవ్యులు సయ్యద్ నుస్రత్ అలీ. మాదుగుల నరసింహ. శివ. వద్ది శ్రీశైలం. నిమ్మగూడెం దయానంద్ గౌడ్. నిమ్మగూడెం రోహిత్ గౌడ్. సయ్యద్ ఉల్ పాత్ అలీ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను రైతులు పొందాలి



**మోత్కూరు, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించే క్వింటాకు 2389 మద్దతు ధరను పొందాలని వ్యవసాయం మార్కెట్ చైర్ పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ కోరారు. బుధవారం మండలంలోని పాలడుగు గ్రామ మచ్చ గిరి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విమల వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ దళారుల చేతిలో తక్కువ ధర రూపంలో రైతులను మోసపోవద్దని, ప్రజా ప్రభుత్వంలో రైతుల పక్షాన నిరంతరం పనిచేస్తున్న తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ రవి సీజన్ లో సన్న రకాల వడ్లకు అదనంగా 500 రూపాయలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్, ఏవో వడ్డేమాన్ కీర్తి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంపల్లి లలిత, రైతు సంఘం అధ్యక్షులు వల్లపు సైదులు, మాజీ సర్పంచ్ మరిపెల్లి యాదయ్య, ఉప సర్పంచ్ దడిపల్లి సైదులు, ఏఈఓ సింహప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అవిశెట్టి ఆవిలిమల్లు,, దేవాలయ చైర్మన్ పులగం వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, సంఘం డైరెక్టర్లు యాస మాధవి, ముక్కాముల మత్స్యగిరి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, రైతులు బొడిగె వీరయ్య, ముక్కముల దోనకొండ ముప్పిడి శ్రీను, బర్ల ధర్మారెడ్డి హుస్సేన్, సంఘం సీఈఓ నర్సింహ్మ చారి పాల్గొన్నారు.

## దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల

▸▸ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం



**రామన్నపేట ఏప్రిల్ 15 (వార్తా వేదిక సూర్య):** డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం తెలిపారు. బుధవారం ప్రిన్సిపల్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూమొదటి ఫేజ్ రిజిస్ట్రేషన్ ఈనెల 15 నుండి మే 7 వరకు, వెబ్ ఆప్షన్ ఈనెల 30 నుండి వచ్చే నెల 8 వరకు చేసుకోవచ్చని అన్నారు. ఎక్కడో సుదూర ప్రాంతాల్లోని కళాశాలలో చేరకుండా స్థానికంగా ఉన్న డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవాలని అన్నారు. అన్ని అర్హతలు కలిగి అపార అనుభవం ఉన్న అధ్యాపకులు, విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు,గ్రంథాలయం, విశాలమైన క్రీడామైదానం, ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి వంటి సకల సదు-పాయాలు కలిగిన కళాశాలలో తప్పకుండా చేరాలని ఆమె అన్నారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం

**మోత్కూరు, ఏప్రిల్ 15 (వార్త వేదిక సూర్య):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈనెల 16న మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు మహిళా సంఘాలు మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**